పండుగలా రైతు దినోత్సవం



షాద్‌నగర్: సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే అంజయ్య యాదవ్



చేవెళ్ల: ఎండ్ల బడ్లపై ర్యాలీగా వస్తున్న ఎమ్మెల్యే, తదితరులు

ఎమ్మెల్యే అంజయ్య యాదవ్

షాద్‌నగర్: అన్నదాతల సంక్షేమమే బీఆర్ఎస్ ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ అన్నారు. తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా శనివారం మండలంలోని కొండన్నగూడ, చించోడ్ గ్రామాల్లోని రైతు వేదికల్లో రైతు దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే హాజరై మాట్లాడారు. కొట్లాడి సాధించుకున్న రాష్ట్రంలో వ్యవసాయం దండుగ కాదు, పండుగలా మారిందన్నారు. అన్నదాతల అభ్యున్నతికి సీఎం కేసీఆర్ అనేక అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు చేపడుతున్నారని తెలిపారు. రైతులకు రైతుబంధు, రైతుబీమా, రాయితీపై విత్తనాలు, ఎరువులు, వ్యవసాయ పనిముట్ల సరఫరా వంటి పథకాలను ప్రవేశపెట్టారని పేర్కొన్నారు. అలాగే, ప్రాజెక్టులను నిర్మించి సాగునీరు అందిస్తున్న ఘనత కేసీఆర్‌దేనని అన్నారు. రైతులకు ఎప్పటికప్పుడు సలహాలు, సూచనలు ఇచ్చేందుకు, రైతులందరూ ఒకే చోట కూర్చొని చర్చించుకునేందుకు వీలుగా రైతు వేదికలను ప్రభుత్వం నిర్మించిందని వివరించారు. కార్యక్రమాల్లో ఏడీఏ రాజారత్నం, తహసీల్దార్ గోపాల్, ఏఓ నిషాంత్‌కుమార్, ఆయా గ్రామాల సర్పంచులు, రైతులు పాల్గొన్నారు.

రైతు సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

కేశంపేట: రైతు సంక్షేమమే బీఆర్ఎస్ ప్రభుత్వ లక్ష్యమని ఎంపీపీ ఎల్లగమోని రవీందర్ యాదవ్ అన్నారు. రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా శనివారం రైతు దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల పరిధిలోని అల్వాల, కొత్తపేట రైతు వేదికల వద్ద క్లస్టర్ల పరిధిలోని ఆయా గ్రామాల రైతులతో వ్యవసాయశాఖ అధికారులు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రవీందర్ యాదవ్ మాట్లాడుతూ.. ప్రభుత్వం రైతులకు గిట్టుబాటు ధరను కల్పించి, చివరి గింజవరకు కొనుగోలు చేస్తుందన్నారు. రైతులకు రైతుబీమా ద్వారా రూ.5లక్షల బీమా సౌకర్యం కల్పిస్తుందని తెలిపారు. గతంలో అధికారంలో ఉండి ప్రజలకు సేవ చేయలేనివారు మళ్లీ అధికారం ఇస్తే చేస్తామనడం హాస్యాస్పదంగా ఉందని విమర్శించారు. ఆయా క్లస్టర్లలో ట్రాక్టర్లు, ఎద్దుల బండులపై ర్యాలీ ని నిర్వహించారు. కార్యక్రమంలో తహసీల్దార్ అజాంఅలీ, అల్వాల, వేములనర్వ, కొత్తపేట, మంగళిగూడ గ్రామాల సర్పంచులు శ్రీలత శ్రీనివాస్, మంజుల మల్లేశ్ యాదవ్, నవీన్‌కుమార్, ఇందిర మ్మ, వైస్ ఎంపీపీ అనురాధ పర్వాత్‌రెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మురళీధర్‌రెడ్డి పాల్గొన్నారు.

మళ్లీ రైతు ప్రభుత్వమే వస్తుంది..

కేశంపేట: రాష్ట్రంలో మళ్లీ రైతు ప్రభుత్వమే వస్తుందని స్త్రీశిశుసంక్షేమశాఖ స్టాండింగ్ కమిటీ జిల్లా చైర్‌పర్సన్ తాండ్ర విశాల అన్నారు. రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా శనివారం రైతు దినోత్సవం వ్యవసాయ విస్తరణ అధికారి శిరీష ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా విశాల మాట్లాడుతూ.. రైతుల సంక్షేమం కోసం బీఆర్ఎస్ ప్రభుత్వం అనేక పథకాలను అమలు చేస్తుందన్నారు. రైతులు పండించిన ప్రతి గింజను ప్రభుత్వమే మద్దతు ధర చెల్లించి కొనుగోలు చేస్తుందని ఆమె వివరించారు. కార్యక్రమంలో ఇప్పలపల్లి, పాపిరెడ్డిగూడ, పోమాల్‌పల్లి గ్రామాల సర్పంచులు అంజనేయులు, విష్ణువర్ధన్‌రెడ్డి, కృష్ణయ్య, ఎంపీటీసీ మంజుల, లక్ష్మీనారాయణ, నర్సింలు, భూపాల్ రెడ్డి, రాంచందర్ నాయక్, ఏపీఎం భగవంతు, గ్రామాల పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

వ్యవసాయ రంగానికి పెద్దపీట

కొత్తూరు: బీఆర్ఎస్ ప్రభుత్వం వ్యవసాయ రంగానికి పెద్దపీట వేస్తుందని జెడ్పీటీసీ ఎమ్మె శ్రీలత అన్నారు. శనివారం మున్సిపాలిటీ పరిధిలోని తిమ్మాపూర్‌లో ఉన్న రైతు వేదికలో దశాబ్ది ఉత్సవాల్లో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ప్రభుత్వం రైతులకు పంటల సాగు కోసం ఆర్థిక సాయం అందిస్తున్నట్లు వివరించారు. అధిక దిగుబడులు సాధించడానికి వీలుగా రైతు వేదికల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ లావణ్య, వైస్ చైర్మన్ రవీందర్, తహసీల్దార్ రాములు, ఏఓ గోపాల్, నాయకులు దేవేందర్‌యాదవ్, ఎమ్మె సత్యనారాయణ పాల్గొన్నారు.

రైతుబంధు అన్నదాతల ఆత్మబంధు

చేవెళ్ల: తెలంగాణ తల్లి దేశానికే అన్నపూర్ణ అని ప్రపంచ మెచ్చిన రైతుబంధు అన్నదాతకు ఆత్మబంధుగా నిలుస్తోందని ఎమ్మెల్యే కాలె యాదయ్య అన్నారు. మండలంలోని చేవెళ్ల, ఆలూరు, కమ్మెట, ఖానాపూర్, కందవాడ ఐదు క్లస్టర్‌ల్లోని రైతు వేదికలలో శనివారం వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో శతాబ్ది ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలూరు క్లస్టర్ రైతు వేదికవద్ద జరిగిన వేడుకల్లో ఎమ్మెల్యే కాలె యాదయ్య, డీసీఎంఎస్‌చైర్మన్ పి. క్రిషారెడ్డిలు పాల్గొని మాట్లాడారు. రాష్ట్రంలో వ్యవసాయానికి సీఎం కేసీఆర్ పెద్దపీటవేశారని తెలిపారు. రైతాంగం సాధించిన విజయాలను వివరించారు. రైతుబంధు దేశంలోనే ఏ రాష్ట్రంలో లేదని రైతులకు పెట్టుబడి సహాయం కింది అండగా నిలుస్తోందన్నారు. రైతువేదికలో మార్కెట్‌కమిటీ చైర్మన్ వెంకట్‌రంగారెడ్డి, ఎంపీపీ విజయలక్ష్మి , జెడ్పీటీసీ మాలతీలు, కందవాడ రైతు వేదికలో మార్కెట్ కమిటీ చైర్మన్ వెంకటరంగారెడ్డి, కమ్మెట, ఖానాపూర్ రైతు వేదికల్లో సర్పంచుల ఆధ్వర్యంలో రైతులు ఎండ్లబండ్లతో ర్యాలీలు నిర్వహించారు.

అన్నదాతకు అండగా బీఆర్ఎస్

కొందుర్గు: పోరాడి సాధించుకున్న రాష్ట్రంలో సీఎం కేసీఆర్ వ్యవసాయ రంగానికి పెద్దపీట వేశారని ఎంపీపీ పోతురాజు జంగయ్య అన్నారు. తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా శనివారం మండలంలోని కొందుర్గు, మహదేవ్‌పూర్, ముట్పూర్, తంగెళ్లపల్లి రైతు వేదికల్లో రైతు దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా క్లస్టర్‌ల్లో రైతులతో సమావేశం ఏర్పాటు చేశారు. అనంతరం ఎంపీపీ మాట్లాడుతూ.. తెలంగాణ మలిదశ ఉద్యమం చేపట్టిన సీఎం కేసీఆర్ ప్రత్యేక రాష్ట్రాన్ని సాధించారు. సాధించుకున్న తెలంగాణను అభివృద్ధిలో మొదటి స్థానంలో నిలిపారని తెలిపారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ రాగమ్మ, వైస్ ఎంపీపీ రాజేశ్ పటేల్, తహసీల్దార్ రమేష్‌కుమార్, ఎంపీడీఓ అంజనేయులు, ఏఓ మధుసూదన్ పాల్గొన్నారు.



శంకర్‌పల్లి: సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే

ఘనంగా దశాబ్ది సంబరాలు

నందిగామ: రైతు సంక్షేమమే బీఆర్ఎస్ ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ పేర్కొన్నారు. మండల కేంద్రమైన నందిగామ, మామిడిపల్లిలో దశాబ్ది వేడుకల్లో భాగంగా వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో శనివారం రైతు దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక గ్రామ పంచాయతీ కార్యాలయం సమీపంలో ఎమ్మెల్యే ట్రాక్టర్ల ర్యాలీని ప్రారంభించారు. అనంతరం ర్యాలీగా రైతు వేదిక వద్దకు చేరుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మా ట్లాడుతూ.. గత ప్రభుత్వాలు రైతుల సంక్షేమాన్ని పట్టించుకోలేదని విమర్శించారు. రైతుల కోసం 24 గంటల ఉచిత విద్యుత్, రైతుబీమా, రైతు బంధు పథకాలు అందజేస్తున్నామని తెలిపారు. రైతులు ఎట్టి పరిస్థితిల్లో కూడా భూములను విక్రయించవద్దని సూచించారు. రైతులు వరకు సేంద్రియ వ్యవసాయం చేయాలని సూచించారు. అనంతరం రైతులకు సహపంక్తి భోజనాలు ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో జెడ్పీవైస్ చైర్మన్ గణేష్, సర్పంచుల సంఘం జిల్లా అధ్యక్షుడు వెంకట్‌రెడ్డి, ఎంపీపీ ప్రియాంక, పీఏసీఎస్ చైర్మన్లు రాజ్‌గోపాల్, మంజుల, అశోక్, మాజీ పీఏసీఎస్ చైర్మన్ విఠల్, ఎంపీటీసీల సంఘం మండల అధ్యక్షురాలు కాట్న లత ,సర్పంచులు, ఏడీ భిక్షపతి, ఏఈఓ వరలక్ష్మి రైతులు జంగిలి కుమార్, శ్రీశైలం, భాస్కర్, తహసీల్దార్ రహ్మాన్ ఖాన్, ఎంపీడీఓ బాల్‌రెడ్డి, ఎంఈఓ కృష్ణారెడ్డి, ఎంపీఓ గిరిరాజ్ తదితరులు పాల్గొన్నారు.



నందిగామ: ట్రాక్టర్ ర్యాలీలో పాల్గొన్న ఎమ్మెల్యే



కేశంపేట: బండిపై రైతువేదికకు వెళ్తున్న ఎంపీపీ



కేశంపేట: సమావేశంలో మాట్లాడుతున్న విశాల



కొత్తూరు: మాట్లాడుతున్న జెడ్పీటీసీ శ్రీలత

రైతు బాంధవుడు కేసీఆర్

శంకర్‌పల్లి: రైతు బాంధవుడు కేసీఆర్ అని ఎమ్మెల్యే కాలె యాదయ్య పేర్కొన్నారు. శతాబ్ది ఉత్సవాల్లో భాగంగా శనివారం మండలంలోని మహాలింగపురం, పర్వేద, ఎల్వర్తి, మోకిలలోని రైతు వేదికల్లో రైతులతో కలిసి రైతు దినోత్సవం ఘనంగా నిర్వ హించారు. ఎడ్ల బండ్లు, ట్రాక్టర్లతో ర్యాలీలు తీశారు. మహాలింగపురంలో మహిళలు బోనాలతో ఎమ్మెల్యేకు స్వాగతం పలికారు. ఎడ్ల బండిపై రైతు వేది కకు చేరుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ.. రైతుకు గుంట భూమి ఉన్న రైతుబంధు, రైతుబీమా పథకాలు వర్తిస్తాయని తెలిపారు. కాగా, దేశంలో ఏ రాష్ట్రంలో కూడా ఇటువంటి పథకాలు లేవని చెప్పారు. అన్ని రాష్ట్రాల చూపు తెలంగాణ చేపడుతున్న పథకాలపై ఉందన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ గోవర్ధన్‌రెడ్డి, జెడ్పీ టీసీ గోవిందమ్మ, ఏఎంసీ చైర్మన్ పాపారావు, వైస్ చైర్మన్ కురుమ వెంకటేశ్, పీఏసీఎస్ చైర్మన్ బద్దం శశిధర్‌రెడ్డి, సర్పంచ్‌లు , గోవర్ధన్‌రెడ్డి, అధ్యక్షుడు గోపాల్, రాఘవేందర్‌రెడ్డి, ఇంద్రసేనారెడ్డి పాల్గొన్నారు.

క్లుప్తంగా

అభివృద్ధిలో దేశంలోనే ఆదర్శం



వృద్ధుడితో మాట్లాడుతున్న ఎమ్మెల్యే

శంకర్‌పల్లి: గ్రామాల అభివృద్ధిలో రాష్ట్రం దేశంలో ఆదర్శంగా నిలిచిందని ఎమ్మెల్యే కాలె యాదయ్య పేర్కొన్నారు. శనివారం మండలంలోని లక్ష్మారెడ్డిగూడ, గాజులగూడ గ్రామాల్లో శుభోదయం కార్యక్రమం నిర్వహించారు. గ్రామాల్లోని ప్రజల ఇంటింటికి తిరుగుతూ సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వద్ధులకు పింఛన్ డబ్బులు సకాలంలో అందుతున్నాయా..లేదా అంటూ వారితో ముచ్చటించారు. గ్రామాల్లో పలు అభివద్ధి పనులను శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సీఎం కేసీఆర్ గ్రామాల అభివృద్ధే ధ్యేయంగా ముందుకు సాగుతున్నారని తెలిపారు. ప్రతి గ్రామంలో సీసీ రోడ్లు, అండర్ డ్రైనేజీ, మంచి నీటి సమస్యలు లేకుండా చేయడం జరిగిందన్నారు.అలాగే, పల్లె ప్రకృతి వనం, క్రీడా మైదానాలు ఏర్పాటు చేసుకోవడం జరిగిందన్నారు. గ్రామాల్లో చెత్త సేకరణ, కంపోస్టు ఎరువుల తయారీ ఎంతో పకడ్బందీగా నిర్వహిస్తున్నారని తెలిపారు. కార్యక్రమంలో లక్ష్మారెడ్డిగూడ, గాజులగూడ సర్పంచ్‌లు ప్రభాకర్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, ఎంపీపీ గోవర్ధన్‌రెడ్డి, జెడ్పీటీసీ గోవిందమ్మ, ఏఎంసీ చైర్మన్ పాపారావు, పీఏసీఎస్ చైర్మన్ బద్దం శశిధర్‌రెడ్డి, జిల్లా సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు రవీందర్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

టీఎస్ఎంసీ చైర్మన్‌కు సన్మానం



చైర్మన్‌ను సన్మానించిన మాజీ ఎమ్మెల్యే

షాద్‌నగర్: మైనార్టీ కమిషన్ చైర్మన్‌గా బాధ్యతలు చేపట్టిన తారిఖ్ అన్సారీని శనివారం మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్‌రెడ్డి కలిశారు. ఈ సందర్భంగా హైదరాబాద్‌లోని మైనార్టీ కమిషన్ కార్యాలయంలోని అన్సారీకి పుష్పగుచ్ఛం అందజేసి, శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.

లోక్ అదాలత్‌లో 136 కేసుల పరిష్కారం



కేసులు పరిష్కరిస్తున్న మాజీ జడ్జి సాంబశివరావు

చేవెళ్ల: చేవెళ్ల కోర్టు ఆవరణలో నిర్వహిస్తున్న లోక్ అదాలత్‌లో శనివారం డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులను పరిష్కరించినట్లు రిటైర్డు సీనియర్ సివిల్ జడ్జి సాంబశివరావు తెలిపారు. ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలోని చేవెళ్ల, శంకర్‌పల్లి, షాబాద్ ట్రాఫిక్ పోలీస్ పెండింగ్ కేసుల పరిష్కారానికి 10రోజుల పాటు లోక్ అదాలత్‌ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఇందులో భాగంగా శనివారం మూడవ రోజున 136 డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు పరిష్కరించినట్లు తెలిపారు. ఇంకా పెండింగ్ కేసులు చాలా ఉన్నాయని వారంతా లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో చేవెళ్ల ట్రాఫిక్ సీఐ వాసు, ఎస్ఐ విఠల్‌రెడ్డి, ఏఎస్ఐ చందర్‌నాయక్, ట్రాఫిక్ పోలీసులు, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

ఘనంగా పల్లకీ సేవ

షాద్‌నగర్: పట్టణ శివారులోని చౌడమ్మగుట్ట హనుమాన్ దేవాలయంలో శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు పల్లకీ మోస్తూ భక్తి పాటలు, ఆటలతో స్వామివారిని ఊరేగించారు. అనంతరం ఫరూఖ్‌నగర్ మండలం అన్నారం గ్రామానికి చెందిన శంకరయ్య దంపతులు భక్తులకు అన్నదానం చేశారు. ఈ పూజా కార్యక్రమంలో కౌన్సిలర్ నందమాధురి, కిషోర్, ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు శ్రీశైలంగౌడ్, రఘుగౌడ్, రమేశ్, రఘునందన్, లక్ష్మణ్, కిషన్‌నాయక్, రాఘవేందర్, రమేష్, నర్సింలు, నారాయణ, శ్రీనివాస్, కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

హెచ్‌ఎం గైర్హాజరుపై విచారణ

సాక్షి ఎఫెక్ట్..

నందిగామ: మండలంలోని నర్సప్పగూడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను ఎంఈఓ కృష్ణారెడ్డి శనివారం సందర్శించారు. సాక్షిలో 'దశాబ్ది వేడుకలకు హెచ్‌ఎం డుమ్మా' అనే శీర్షికన శనివారం ప్రచురితమైన కథనానికి అధికారులు స్పందించారు. డీఈఓ ఆదేశానుసారంగా శనివారం ఎంఈఓ కృష్ణారెడ్డి పాఠశాలను సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయుల , హెచ్‌ఎం పనితీరుపై గ్రామస్తుల సమక్షంలో విచారణ చేపట్టారు. పాఠశాల హెచ్‌ఎం సుదర్శన్‌రెడ్డి ఎలాంటి కారణం లేకుండానే ఫోన్‌లో మెసేజ్ పెట్టి డుమ్మా కొడుతుంటారని ఉపాధ్యాయులు తెలిపారు. అనారోగ్య సమస్య అంటూ పాఠశాలకు సక్రమంగా రాలేకపోతున్నాడని, అలాంటి హెచ్‌ఎం మాకొద్దు అంటూ గ్రామస్తులు ఎంఈఓకు చెప్పారు. 10వ తరగతి విద్యార్థులు ఒక్కరు కూడా పాస్ కాకపోవడం చాలా దారుణమన్నారు. అయినా, హెచ్‌ఎం మారకపోవడం ఆయన నిర్లక్ష్యానికి నిదర్శనమని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ విషయమై డీఈఓకు నివేదిక ఇస్తానని ఎంఈఓ తెలిపారు. కాగా, శనివారం కూడా హెచ్‌ఎం పాఠశాలకు గైర్హాజరయ్యారు.



విచారణ చేస్తున్న ఎంఈఓ కృష్ణారెడ్డి తదితరులు

కనుల పండుగా బొడ్రాయి పున:ప్రతిష్ఠాపన



బొడ్రాయికి ప్రత్యేక పూజలు చేస్తున్న అవినాశ్‌రెడ్డి, తదితరులు

జెడ్పీటీసీ అవినాశ్‌రెడ్డి

షాబాద్: కనుల పండుగా బొడ్రాయి పునఃప్రతిష్ఠాపన ఘనంగా నిర్వహించారని జెడ్పీటీసీ పట్నం అవినాశ్‌రెడ్డి పేర్కొన్నారు. శనివారం మండలంలోని మన్‌మర్రిలో బొడ్రాయి పునఃప్రతిష్ఠాపన కార్యక్రమం వేదపండితుల మంత్రోచ్చరణ మధ్య అంగరంగ వైభవంగా జరిపారు. అనంతరం యజ్ఞహోమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా అవినాశ్‌రెడ్డి మాట్లాడుతూ.. ఆధ్యాత్మిక చింతనతోనే ప్రతి ఒక్కరికి మానసిక ప్రశాంతత కలుగుతుందని చెప్పారు. వేద పండితుల ఆధ్వర్యంలో బొడ్రాయి పునఃప్రతిష్ఠాపన కార్యక్రమం నిర్వహించారు. గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో సహకార సంఘం చైర్మన్ శేఖర్‌రెడ్డి, సర్దార్‌నగర్ మార్కెట్ కమిటీ చైర్మన్ నర్సింగ్‌రావు, మాజీ చైర్మన్ శ్రీనివాస్‌గౌడ్, వివిధ గ్రామాల సర్పంచ్‌లు నర్సింహారెడ్డి, రాజేందర్‌రెడ్డి, దర్శన్, ఎంపీటీసీ సరళ, గ్రామస్తులు తదితరులున్నారు.

రైతులకు ఏం చేశారని సంబరాలు

యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు శ్రీనివాస్

చేవెళ్ల: బీఆర్ఎస్ పార్టీ హయాంలో రైతులకు ఏం చేశారని సంబరాలు జరుపుకొంటున్నారని యువజన కాంగ్రెస్ చేవెళ్ల మండల అధ్యక్షుడు శ్రీనివాస్ పేర్కొన్నారు. శనివారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ.. దశాబ్ది ఉత్సవాల పేరిట రైతుదినోత్సవ సంబరాలు నిర్వహించుకోవడంపై ఆయన మండిపడ్డారు. రైతును రాజు గా చేసిన ఘనత కాంగ్రెస్‌పార్టీదేనని తెలిపారు. కౌలు రైతు చట్టం కింద రైతులకు రుణాలు పంపిణీ చేసింది కాంగ్రెసేనని చెప్పారు.

హరిభూషణ్‌పై చర్యలు తీసుకోండి

కౌన్సిలర్ శ్రావణి

షాద్‌నగర్‌రూరల్: పట్టణంలోని 10వ వార్డులోని సీఎస్‌కే విల్లాస్‌లో మత విద్వేషాలను సృష్టిస్తున్న హరిభూషణ్‌పై చర్యలు తీసుకోవాలని శనివారం సీఎస్‌కే విల్లాస్ అసోసియేషన్ అధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డితో కలిసి కౌన్సిలర్ శ్రావణి ఏసీపీ కుశాల్కర్‌కు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ శ్రావణి మాట్లాడుతూ..622 విల్లాలో నివసిస్తున్న హరిభూషణ్ కాలనీలో ఇష్టానుసారంగా వ్యవహరిస్తూ కాలనీలోని చెట్లను నరికివేస్తున్నాడని ఆరోపించారు. చెట్లను నరికివేస్తున్న విషయంలో కౌన్సిలర్‌గా నేను ప్రశ్నిస్తే మీ అంతు చూస్తామని బెదిరింపులకు పాల్పడుతున్నాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. సోషల్ మీడియాలో తమపై తప్పుడు ప్రచారం చేస్తూ బ్లాక్ మెయిల్‌కు పాల్పడుతున్న ఖాజాపాషాతో పాటుగా మరికొందరిపై చర్యలు తీసుకోవాలని కోరారు.

బాధిత కుటుంబాలకు కేంద్రం అండ

బీజేపీ అసెంబ్లీ కన్వీనర్ విజయకుమార్

షాద్‌నగర్‌రూరల్: ఒడిశాలోని బాలాసోర్‌లో జరిగిన రైలు ప్రమాద బాధితులకు కేంద్ర ప్రభుత్వం అండగా ఉంటుందని బీజేపీ అసెంబ్లీ కన్వీనర్ డాక్టర్ విజయకుమార్ అన్నారు. ఘోర రైలు ప్రమాదం ఘటనలో 261 మందికి పైగా మృతి చెందడం. 900 మందికి పైగా గాయపడడంపై శనివారం బిజెపి అసెంబ్లీ కన్వీనర్ డాక్టర్ విజయకుమార్ తీవ్రదిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

రిజర్వాయర్ నిర్మించే వరకు పోరు

పీసీసీ కార్యదర్శి శంకర్

షాద్‌నగర్‌రూరల్: లక్ష్మీదేవిపల్లి రిజర్వాయర్‌ను నిర్మించే వరకు ఉద్యమాన్ని ఆపేది లేదని టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి వీర్లపల్లిశంకర్ అన్నారు. రిజర్వాయర్ నిర్మాణం చేపట్టాలని కోరుతూ ప్రజా సంఘాల ఆధ్వర్యంలో చేపట్టిన రిలే నిరాహార దీక్షలు శనివారం రెండవ రోజుకు చేరుకున్నాయి. ఈ సందర్భంగా శంకర్ దీక్షకు మద్దతు తెలిపి మాట్లాడారు. లక్ష్మీదేవిపల్లి రిజర్వాయర్‌ను నిర్మించాలని ప్రతిపక్ష, ప్రజా సంఘాల నాయకులు గత నెల రోజులుగా వివిధ కార్యక్రమాలను చేపట్టడం జరుగుతుందన్నారు. పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకం పనులు ముమ్మరంగా జరుగుతున్నాయని, లక్ష్మీదేవిపల్లి త్వరలోనే పూర్తి చేస్తామని స్థానిక ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ చెపుతున్నారని తెలిపారు. కానీ, లక్ష్మీదేవిపల్లి నిర్మాణంపై రాష్ట్ర నాయకత్వం మాట్లాడడం లేదని చెప్పారు. అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసేందుకు రాష్ట్ర ఎక్సైజ్‌శాఖ మంత్రి శ్రీనివాస్‌గౌడ్ షాద్‌నగర్‌కు వచ్చారని, పట్టణంలో నిర్వహించిన సభలో మంత్రి లక్ష్మీదేవిపల్లి రిజర్వాయర్ నిర్మాణంపై మాట్లాడలేదని ఆరోపించారు. కార్యక్రమంలో కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు చల్లాశ్రీకాంత్‌రెడ్డి, నాయకులు రాందాస్, వెంకట్‌రెడ్డి, రాములు, రమేష్‌గౌడ్, వెంకట్‌నర్సింహ్మారెడ్డి, సతీష్‌పటేల్, రాజు, శ్రీను, బాబర్‌అలీఖాన్, తిరుమలయ్య తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్త వార్తలు

▲ **బడీడు పిల్లలను బడిలో చేర్చాలి**

షాద్‌నగర్: బడీడు పిల్లలను బడిలో చేర్పించాలని సర్పంచ్ రాములు నాయక్ అన్నారు. మండలంలోని గిరాయిగుట్ట తండాలో శనివారం బడిబాట కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు, గ్రామస్తులు ర్యాలీ నిర్వహించారు. అనంతరం రాములు నాయక్ మాట్లాడుతూ.. విద్యార్థులకు చదువు అనేది ఆస్తిలాంటిదన్నారు. చదువుకునే వయస్సులో చిన్నారులను పనులకు పంపకుండా తల్లిదండ్రులు బడిలో చేర్పించి మంచి విద్యను నేర్పించాలని చెప్పారు.

▲ **సంతాపూర్‌లో బడిబాట**

కేశంపేట: మండలంలోని సంతాపూర్‌లో శనివారం కొత్తపేట జెడ్పీ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు బడిబాట కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో ప్రైవేట్ పాఠశాలలో చదువుతున్న విద్యార్థుల తల్లిదండ్రుల వద్దకు వెళ్లి ప్రభుత్వ బడుల్లో చదివించాలని కోరారు. ప్రభుత్వ బడుల్లో నాణ్యమైన విద్య, పుస్తకాలు, దుస్తులు ఉచితంగా అందిస్తుందని తెలిపారు. పాఠశాలలో అన్ని రకాల వసతులు ఉన్నాయని, నాణ్యమైన విద్యను అందిస్తామని విద్యార్థులతో పాటు వారి తల్లిదండ్రులకు వివరించారు.

▲ **పాపిరెడ్డిగూడలో...**

పాపిరెడ్డిగూడలోని ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు శనివారం గ్రామంలో బడిబాట కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని విద్యార్థుల తల్లిదండ్రుల వద్దకు వెళ్లి ప్రభుత్వ పాఠశాలలో తమ పిల్లలను చేర్పించాలని కోరారు.

▲ **గాలివానకు విరిగిన విద్యుత్ స్తంభాలు**

కొందుర్గు: మండలంలోని చుక్కమెట్టు గ్రామశివారులో గాలివానకు విద్యుత్ స్తంభాలు విరిగిపడ్డాయి. శనివారం సాయంత్రం ఈదురు గాలులతో కూడిన వర్షం కురిసింది. గాలులు బలంగా రావడంతో 3 విద్యుత్ స్తంభాలు నేలకొరిగి విద్యుత్ సరఫరా నిలిచిపోయింది.

▲ **కల్లాల నిర్మాణాలకు అవకాశం కల్పించండి**

కేశంపేట: ఉపాధిహామీ పథకంలో కల్లాల నిర్మాణాలకు అవకాశం కల్పించాలని శనివారం బీజేపీ మండల అధ్యక్షుడు నర్సింహయాదవ్ కేంద్రమంత్రి కిషన్‌రెడ్డిని కలిసి వినతిపత్రం అందజేశారు. గ్రామాల్లో కల్లాలు లేకపోవడం వల్ల రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని మంత్రి దృష్టికి తీసుకెళ్లారు.

▲ **రిజర్వేషన్లు కల్పించిన ఘనత కాంగ్రెస్‌దే**

కొందుర్గు: చట్టసభలలో మహిళలకు రిజర్వేషన్లు కల్పించిన ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కుతుందని మహిళా కాంగ్రెస్ మండల అధ్యక్షురాలు వజ్రమ్మ అన్నారు. శనివారం మండలంలోని రేగడిచిల్కమర్రి, ఉత్తరాస్‌పల్లి, టేకులపల్లి గ్రామాల్లో మహిళా కాంగ్రెస్ గ్రామ కమిటీలను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా వజ్రమ్మ మాట్లాడుతూ..కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే మహిళలకు ప్రత్యేక మ్యానిఫెస్టోను అమలు చేస్తుందని అన్నారు. గ్యాస్ సిలిండర్ రూ 500లకే అందిస్తుందని అన్నారు. విద్యార్థినులు కళాశాలకు వెళ్లేందుకు స్కూటీ అందజేతమని తెలిపారు. మహిళలందరు కాంగ్రెస్ పార్టీ గెలుపుకోసం కృషి చేయాలని కోరారు.